క్లుప్తంగా

అఖండ నాదార్చన



విజయవాడ కల్చరల్: స్వరఝరి ఆధ్వర్యాన మహాశివరాత్రి సందర్భంగా గవర్నర్‌పేటలోని సీతారామ చంద్రమూర్తి దేవస్థానంలో శుక్రవారం నిర్వహించిన అఖండ నాదార్చాన అత్యంత వైభవంగా సాగింది. నగరానికి చెందిన సంగీత విద్వాంసులు అంజనా సుధాకర్, వేమూరి విశ్వనాథ్, లంక తేజస్వి, మల్లాది కార్తీక త్రివేణి, సాయి చరణ్ రాజ్, శారద ముష్టి తదితరులు భక్తి సంకీర్తనలను మధురంగా గానం చేశారు.

- శ్రీ సుబ్రహ్మణ్య సంగీత సమితి ఆధ్వర్యాన సత్యనారాయణపురంలోని సంస్థ కార్యాలయంలో శుక్రవారం చిన్నారులు వీణపై భక్తి గీతాలను పలికించారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి సీవీరావ్, చిట్టా రామలక్ష్మి పాల్గొన్నారు.

భక్తులను రంజింపజేసిన భజన



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): మహా శివరాత్రి పురస్కరించుకుని అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై కాటూరు గ్రామానికి చెందిన శ్రీ ఈశ్వరి భక్త సమాజానికి చెందిన కళాకారుల భజన భక్తులను రంజింపజేసింది. శుక్రవారం కళావేదికపై భక్త సమాజం గురువు గుమ్మడిదల వీర వెంకటేశ్వరరావు, మహేశ్వరి తమ శిష్యబృందంతో పలు అమ్మవారి కీర్తనలను ఆలపించారు.

పేదల అభ్యున్నతికి కృషి



అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): పేదలకు అభ్యున్నతికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నేతలు చెప్పారు. వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావును రానున్న ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే వెలంపల్లి అల్లుడు మంచుకొండ చక్రవర్తి ఓటర్లను అభ్యర్థించారు. వెలంపల్లికి మద్దతుగా స్థానిక 58వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజతో కలిసి శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు వెలంపల్లి రామకృష్ణ, నేతలు పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

మధురానగర్(విజయవాడసెంట్రల్): మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని శుక్రవారం 'త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక విజయవాడ కమిటీ' ఆధ్వర్యాన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు సురేష్ మహాశివరాత్రి విశిష్టతను, త్రైత సిద్ధాంతాన్ని వివరించారు. కార్యక్రమంలో సభ్యులు అప్పల నరసమ్మ, సూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బాలిక అదృశ్యం

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): బాలిక అదృశ్యమైన ఘటనపై కొత్తపేట పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత రాజరాజేశ్వరిపేటకు చెందిన ఆకుల జరీనా, శ్రీను భార్యభర్తలు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. వారి రెండో కుమార్తె(15) పదో తరగతి చదువుకుని ఇంటి వద్దే ఉంటుంది. గురువారం ఉదయం జరీనా పనికి వెళ్లి సాయంత్రం తిరిగి వచ్చేసింది. కుమార్తె కోసం చూడగా కనిపించలేదు. చుట్టు పక్కల వెదికినా ఫలితం లేకపోవడంతో తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మోకాళ్ల నొప్పులకు ఆక్యుపంక్చర్ సరైన వైద్యం



పెనమలూరు: మోకాళ్ల నొప్పులకు ఆక్యుపంక్చర్ సరైన వైద్యమని యోగాశక్తి సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ మాకాల సత్యనారాయణ అన్నారు. కానూరు అశోక్‌నగర్‌లో మహాశివరాత్రి సందర్భంగా ఉచితంగా మోకాళ్ల నొప్పులకు వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఆక్యుపంక్చర్ వైద్యంతో ఎటువంటి ఆపరేషన్, మందులు లేకుండా మోకాళ్ల నొప్పులు తగ్గించవచ్చని తెలిపారు. మోకాళ్ల నొప్పులు తగ్గడానికి యుబీ 40 అనే నాడీ కేంద్రం వద్ద ఒత్తిడి చేయడం వలన నొప్పులు తగ్గించగలుగుతామని వివరించారు. ప్రతీ ఒక్కరు ఆక్యుపంక్చర్‌పై అవగాహన పొందితే ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవచ్చని పేర్కొన్నారు. శిబిరంలో 50 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు.

పాహిమాం పరమేశ్వరా..

- 'సెంట్రల్'లో భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు
- శివనామ స్మరణతో మార్మోగిన శివాలయాలు

శివనామస్మరణతో 'సెంట్రల్'లోని శైవక్షేత్రాలు మార్మోగాయి. మహాశివరాత్రి పురస్కరించుకుని శుక్రవారం.. కోరిన కోర్కెలు తీర్చే భోళా శంకరుడికి పంచామృతాభిషేకాలు చేశారు. రుద్రహోమాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు. భక్తులు జాగరణ చేస్తూ లింగాష్టకాన్ని, శివ పంచాక్షరి మంత్రాన్ని పఠించారు. లింగోద్భవ ఘట్టం, శివ పార్వతులు కల్యాణాన్ని కనులారా వీక్షించారు. భక్తుల కోసం ఆలయాల నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.



కండ్రికలో శివలింగానికి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు



లెనిన్ సెంటర్‌లో మహా శివలింగం వద్ద ఎమ్మెల్యే మల్లాది విష్ణు

మధురానగర్(విజయవాడసెంట్రల్): నియోజకవర్గంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. 29వ డివిజన్ మధురానగర్ శ్రీ ఉభయ రామలింగేశ్వరస్వామివారి దేవాలయం, 31వ డివిజన్ ముత్యాలంపాడులోని శ్రీపార్వతీసమేత రామలింగేశ్వరస్వామివారి దేవాలయంలో మహాశివరాత్రి వేడుకలలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు కార్పొరేటర్లు కొంగితల లక్ష్మీపతి, పెనుమత్స శిరీషతో కలిసి పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నప్రసాద వితరణను ప్రారంభించారు.

- అయోధ్యనగర్ శ్రీదత్తసాయి శివకామేశ్వరీపీఠంలో శ్రీధర్మపరిషత్ మహాసంస్థానం వేడుకలు ఆధ్వర్యాన ఘనంగా జరిగాయి. కార్యక్రమాలను పీఠం వ్యవస్థాపకుడు అవ్వా హేమసుందర వరప్రసాద్ పర్యవేక్షించారు.
- శ్రీ శివజ్ఞాన పీఠంలో పీఠాధిపతి శివాచార్య స్వామి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాశివరాత్రి విశిష్టతను వివరించారు.
- పసుపుతోట శ్రీదత్తసాయి మందిరంలో చంద్రశేఖర స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, పారాయణం చేశారు. కార్యక్రమాలను మందిర వ్యవస్థాపకుడు తంగెళ్లమూడి వీర మోహనరావు పర్యవేక్షించారు.
- ముత్యాలంపాడు శ్రీషిర్డీసాయిబాబా మందిరంలో మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం బిల్వార్చన జరిగింది. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): సత్యనారాయణపురంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారు జామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు శివయ్యను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మహాశివుడిని ప్రసన్నం చేసుకున్నారు. రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షుడు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు తన కుమార్తె చంద్రికతో కలసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గోమాతకు పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య స్వామి వారికి రుద్రాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక కార్పొరేటర్ శర్వాణిమూర్తి, ఆలయ చైర్మన్ కొల్లూరు రామకృష్ణ తదితరులు ఉన్నారు.



మహన్యాస పూర్వక రుద్రాభిషేకం

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడులోని శ్రీ పార్వతీసమేత రామలింగేశ్వరస్వామి వారి దేవాలయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే మల్లాది విష్ణు ఆయన చిన్న కుమార్తె చంద్రికతో కలిసి సందర్శించారు. కైలాసనాథునికి సుగంధద్రవ్యాలతో అభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ పరమశివుని కృపాకటాక్షాలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో తలపెట్టిన కార్యక్రమాలన్నీ విజయవంతం కావాలని కోరుకున్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పెనుమత్స శిరీష, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- పాయకాపురం(విజయవాడరూరల్): కండ్రిక శివాలయంలో ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతోపాటు డివిజన్ కోఆర్డినేటర్ షేక్ ఇస్మాయిల్, నేతలు యరగొర్ల శ్రీరాములు, మాతామహేశ్, కొక్కిలిగడ్డ నాని, ఇన్‌చార్జి జలసూత్రం శ్రీనివాసరావు, మోదుగుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): శివగిరి పరిసరాలు శుక్రవారం శివ నామస్మరణతో మార్మోగాయి. మహా శివరాత్రి సందర్భంగా మొగల్రాజపురంలోని శివగిరిపై భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శివలింగానికి పూజలు చేశారు. నాగసాధువులు శివలింగానికి అభిషేకాలు చేశారు. శివగిరి వ్యవస్థాపకుడు మల్లికార్జునశర్మ పర్యవేక్షణలో మహాలింగార్చన, శివకల్యాణం, రుద్రహోమం జరిగాయి. మధ్యాహ్నం జరిగిన అన్నదానంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాచవరం ఎస్ఐ శంకరరావు అన్నదానాన్ని ప్రారంభించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు శివగిరిపై ఉన్న స్వామి వారి ఉత్సవ మూర్తుల ఊరేగింపు మొగల్రాజపురం పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తామని మల్లికార్జునశర్మ తెలిపారు.

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): కొత్తపేట ఆంజనేయ వాగు సెంటర్‌లోని శ్రీ వీరాంజనేయస్వామి వారి ఆలయంలో శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారికి సుప్రభాత సేవ, పంచామృత అభిషేకాలు, మధ్యాహ్నం ఒంటి గంటకు స్వామి వారికి కుంభాభిషేకం నిర్వహించారు. ఆలయ అర్చకులు విన్నకోట శ్రీనివాసరావుశర్మ పూజలు చేశారు. ఆలయ ఈవో రావూరి వెంకటేశ్వరరావు చైర్మన్ నందిపాటి శ్రీనివాసరావు, పాలక మండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

- భీమనవారి పేటలోని శ్రీ విజయదుర్గా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి 8 గంటలకు విజయదుర్గా రామలింగేశ్వర స్వామి వార్ల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చింతలపాటి వెంకట సుబ్రహ్మణ్యశాస్త్రి, పవన్‌కుమార్ శర్మలు కళ్యాణోత్సవాన్ని జరిపించగా, పలువురు ఉభయదాతలు భక్తులు పాల్గొన్నారు.

లెనిన్ సెంటర్‌లో...

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): లెనిన్ సెంటర్‌లోని ఓం శ్రీ షిర్డీ నాగసాయి బాబా-నాగమానసాదేవి మందిరంలోని మహాశివలింగం వద్ద శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు పాల్గొని మహాశివలింగం వద్ద పూజలు చేశారు. మందిర వ్యవస్థాపకుడు సుధాస్వామి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చల్లపల్లి బంగళా సమీపంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర అన్నపూర్ణ ఆలయంలో మల్లాది విష్ణు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విజయవాడ కల్చరల్: దుర్గాపురంలోని శివరామకృష్ణ క్షేత్రంలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా పరమేశ్వరుడికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, నవగ్రహారాధన, పంచామృత అభిషేకం నిర్వహించారు. లబ్బీపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శారదా చంద్రమౌళీశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు వేద సభను నిర్వహించారు.



శ్రీదత్తసాయి శివకామేశ్వరీపీఠంలో..




ముత్యాలంపాడులో పూజలు చేస్తున్న అర్చకులు



ఎస్ఎన్‌పురంలో కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లాది విష్ణు



ముత్యాలంపాడులో ప్రసాదాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, శిరీష



దుర్గాఘాట్ వద్ద పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులు



యనమలకుదురు రామలింగేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో భక్తజన సందడి



దుర్గాఘాట్ వద్ద క్యూలైన్‌లో వస్తున్న భక్తులు

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి



మహిళా కార్పొరేటర్లతో కలిసి కేకు కట్ చేస్తున్న ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్ తదితరులు



వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశికి సన్మానం



గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ జమల పూర్ణమ్మను సత్కరిస్తున్న దృశ్యం

అజిత్‌సింగ్‌నగర్(విజయవాడసెంట్రల్): అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యమిచ్చి, మహిళా సాధికారతను నిజం చేసి చూపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ సెంట్రల్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. సింగ్‌నగర్ ఆంధ్రప్రభకాలనీలోని పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఆయన మహిళా కార్పొరేటర్లు, నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలు ఉన్నతి సాధిస్తే ఆ కుటుంబం అంతా అభివృద్ధి సాధించినట్లేనని నమ్మిన వ్యక్తి మన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే వెలంపల్లి కుమార్తె, వెలంపల్లి ఫౌండేషన్ చైర్మన్ సాయి అశ్విత ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మహిళా కార్పొరేటర్లు, మహిళా నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి, మిఠాయిలు పంచారు. డిప్యూటీ మేయర్ అవుతు శైలజ, కార్పొరేటర్లు ఉద్దంటి సునీత, కుక్కల అనిత, కొండాయిగుంట మల్లీశ్వరి, ఇసరపు దేవి, ఎండీ షాహినా సుల్తానా, ఉమ్మడి రమాదేవి, అలంపూరు విజయలక్ష్మి, మోదుగుల తిరుపతమ్మ, యర్రగొర్ర తిరుపతమ్మ,అంగిరేకుల గొల్లభామ, మాజీ కార్పొరేటర్ వీర్ల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాయకాపురం/అజిత్‌సింగ్‌నగర్(విజయవాడరూరల్): మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశి అన్నారు. జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం వాంబేకాలనీ అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థలో మండలి న్యాయసేవా సంస్థ ఆధ్వర్యాన మహిళలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో వికలాంగుల పోరాట సమితి రాష్ట్ర సమితి అధ్యక్షురాలు ఘంటేడి సుజాత, ప్యారాలీగల్ వలంటీర్ ఎ.యశోద, లయన్స్ క్లబ్ ప్రతినిధి దుంపాల లక్ష్మీకుమారి, అమ్మ ప్రేమ ఆదరణ సేవా సంస్థఅధ్యక్షురాలు కొవ్వాడ అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎంజీ రోడ్డులోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అయ్యంకి వెంకట రమణయ్య మనువడు సరస్వతి సామ్రాజ్యం అధ్యక్షులు మురళి, ఆయన కుటుంబ సభ్యులు గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడుతున్న గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్‌పర్సన్ జమల పూర్ణమ్మను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎంవీడీటీ నగేష్, ఠాగూర్ గ్రంథాలయాధికారి రమాదేవి, ఉమారాణి, వై ధనలక్ష్మి, రమేష్, రాంబాబు, శంకర్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు అన్నదానం

పెనమలూరు: పోరంకి గ్రామంలో అనాథ బాలలకు శుక్రవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని ప్రభునగర్‌లో ఉన్న నవరత్నం అనాథ ఆశ్రమంలో పిల్లలకు మహాశివరాత్రి సందర్భంగా తాడిగడప గ్రీన్ సిటీ డెవలప్‌మెంట్ కమిటీ అన్నదానం చేసింది. మానవసేవే మాధవసేవగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని కమిటీ అధ్యక్షుడు అయినపురపు శేషగిరిరావు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి, ట్రెజరర్ టి.సాయినాథ్, కమిటీ సభ్యులు రవి, కె.వెంకట్రావు, అన్నాబత్తుల సురేష్, ఎండీ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి



మాట్లాడుతున్న డాక్టర్ ఇందిర

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని గైనకాలజిస్ట్ సీహెచ్ ఇందిర చెప్పారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) విజయవాడ బ్రాంచ్ కార్యాలయం ఆవరణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం మహిళల ఆరోగ్యంపై అవగాహన సదస్సు జరిగింది. ఇందిర.. మహిళలు శారీరకంగా, మానసికంగా బలంగా ఉండటం అనే అంశంపై మాట్లాడారు. మహిళలు చిన్నపాటి అనారోగ్య సమస్యను కూడా నిర్లక్ష్యం చేయకూడదన్నారు. నిత్యం ఆకుకూరలు, కూరగాయలు, తాజా పండ్లు తినడంతో పాటుగా కొద్ది పాటి వ్యాయామం చేయడం ద్వారా శరీరాన్ని మనస్సును ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని చెప్పారు. వృత్తిని, జీవితాన్ని బ్యాలెన్స్ చేయడం అనే అంశంపై చార్టర్డ్ అకౌంటెంట్ వై.లక్ష్మీవాశ్చల్య మాట్లాడుతూ మహిళలు ఉన్న వృత్తితో పాటుగా జీవితాన్ని బ్యాలెన్స్ చేస్తుండాలన్నారు.

వేడుకల కో-ఆర్డినేటర్, ఐసీఏఐ విజయవాడ బ్రాంచ్ పూర్వ అధ్యక్షురాలు జీ.శ్రీతా సీరేస్ ప్రసంగించారు. ఐసీఏఐ సభ్యులకు, సీఏ విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఐసీఏఐ విజయవాడ శాఖ చైర్మన్ నిట్టా రవికిషోర్, వైస్ చైర్మన్ కె.నారాయణ, కార్యదర్శి ఉప్పులూరి జయంత్ తదితరులు మాట్లాడారు. ఇందిర, లక్ష్మీ వాశ్చల్యను ఐసీఏఐ ప్రతినిధులు సత్కరించారు.

మహిళల ఉన్నతే సమాజ ప్రగతి

అమెరికన్ ఆంకాలజీ హాస్పటల్ డాక్టర్ అనీల పాటిబండ్ల

భవానీపురం(విజయవాడపశ్చిమ): మహిళ ఉన్నతే సమాజ ప్రగతి అని అమెరికన్ అంకాలజి హాస్పటల్ డాక్టర్ అనీల పాటిబండ్ల పేర్కొన్నారు. మహిళా దినోత్సవాన్ని శుక్రవారం కానూరులోని అమెరికన్ అంకాలజీ ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా నిర్వహించారు. 'బ్రేకింగ్ ది బైయస్.. స్థానికత కోసం సమానత' అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా అమెరికన్ అంకాలజీ వైద్య బృందం హాజరై హెచ్.పి.వి వ్యాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్, మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజీ ప్రారంభించారు. మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రాజేష్ కోట మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై విజయం సాధించిన మహిళలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఏఓఐ రీజనల్ సీఈఓ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా రూ.4వేలు విలువ కలిగిన క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రూ.999 ప్యాకేజీ ద్వారా చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సాయికృష్ణ కొల్లూరు, ఏఓఐ జోనల్ డైరెక్టర్ పీవీఆర్ కిరణ్, డాక్టర్ శ్రీకాంత్ కోటగిరి తదితరులు పాల్గొన్నారు.

తోటి వారికి సాయపడాలి



మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): తోటి వారికి సాయం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావించాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ది ఏపీ స్టేట్ సభ్యుడు లయన్ చలసాని అజయ్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సమీపంలో రోడ్డుపై కూరగాయలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్న మంగమ్మ అనే మహిళకు రూ.11 వేలను శుక్రవారం అందజేశారు. చలసాని అజయ్‌కుమార్ హాజరై ఆమెకు నగదును ఇచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ జూబ్లీ హరిత అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, కార్యదర్శి ఫణి, లయన్స్ సభ్యులు యోగా మాస్టార్ అంకాల సత్యనారాయణ, కాకాని శ్రీనివాసరావు, రామకృష్ణ, రామయ్య, శ్రీనివాసరావు, బెజవాడ బార్ కౌన్సిల్ సెక్రటరీ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఖాజీల పదవీకాలం పెంపు హర్షణీయం

కంకిపాడు: ఖాజీల పదవీకాలం పెంపుదల చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమని కంకిపాడు మండల ప్రభుత్వ ఖాజీ హఫీజ్ మహమ్మద్ ఆరిఫ్ అన్నారు. గోసాల సెంటరులోని ఆయన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.